# రాయల్ పోస్ట్

సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



Circulated to Hyderabad, Ranga Reddy, Yadadri Bhuvanagiri, Medchal, Warangal, Suryapet, Manchirial, Nalgonda, Nizambad, Jangaon

ప్రచురణ : హైదరాబాద్ | ఆదివారం,అక్టోబర్26,2025 | సంపుటి : 15 | సంచిక : 153 | పేజీలు : 8 | వెల : 2 రూ


## యువతకు ఉద్యోగాలు కల్పించాలని

# సంకల్పించాం


**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

- నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము.
- రాష్ట్రవ్యాప్తంగా నేటివరకు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు నియామకాలు..
- తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మెగా జాబ్ మేళా



**హుజూర్ నగర్అక్టోబర్25,**

నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ రాష్ట్రం వచ్చిందని మూడు అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించి మాట్లాడారు. హుజూర్ నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలతో పాటుగా ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు.




## యూపీలో

# దారుణం

- జర్నలిస్టును 24 పోట్లు పొడిచి చంపిన నిందితులు
- ప్రయాగ్‌రాజ్‌లో జర్నలిస్టు దారుణ హత్య
- లక్ష్మీ నారాయణ్ సింగ్‌ను కత్తులతో పొడిచి చంపిన దుండగులు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో దారుణం చోటుచేసుకుంది. లక్ష్మీ నారాయణ్ సింగ్ అలియాస్ పప్పు సింగ్ (54) అనే జర్నలిస్టును దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపారు. నగరంలోని ఓ హెూటల్ సమీపంలో గురువారం ఈ ఘటన జరిగింది. మృతుడు హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్ సింగ్‌కు మేనల్లుడు.



## తెలంగాణలో ఫిబ్రవరి 25 నుంచే

# ఇంటర్ పరీక్షలు

- గతేడాది కన్నా పది రోజుల ముందే ప్రారంభం
- ఈ ఏడాది పరీక్ష రాయనున్న 9.5 లక్షల మంది విద్యార్థులు
- ప్రాక్టికల్ పరీక్షలకు 4.2 లక్షల మంది

**హైదరాబాద్,అక్టోబర్25**

తెలంగాణలో ఈసారి ఇంటర్ పరీక్షలు ముందే జరగనున్నాయి. గతేడాది కన్నా పది రోజుల ముందే పరీక్షలు ప్రారంభించాలని ఇంటర్ బోర్డు ప్రతిపాదించగా.. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఈ రోజు మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఇంటర్ పరీక్షల తేదీలతో పాటు సిలబస్‌లోనూ మార్పులు చేసినట్లు తెలిపారు.ఫస్టియర్ లో ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉండనున్నాయి. ఇంటర్నల్ పరీక్షలకు 20, ఎక్స్‌టర్నల్ పరీక్షలకు 80 మార్కులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు.



## అంబేద్కర్ విగ్రహం దగ్గర

# తేల్చుకుందాం

- కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అనడంపై మంత్రి అడ్లూరి ఫైర్
- హరీశ్ రావుకు బహిరంగ చర్చకు సవాల్ విసిరిన మంత్రి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న అడ్లూరి

**హైదరాబాద్,అక్టోబర్25**

రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్ధిపేటలో ఈరోజు మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్.. హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. "ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్‌ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన మరవొద్దు. మా కేబినెట్ మీటింగ్ ప్రజల అవసరాల కోసమే... అంతే తప్ప, దండుపాళ్యంలా దోచుకోవడానికి కాదు" అని ఆయన స్పష్టం చేశారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడటం దారుణమన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేతో, తన భజన మండలితో తనను తిట్టించడం ఎంతవరకు సమంజసమని హరీశ్‌ను ప్రశ్నించారు.

## నేటి నుంచే కవిత

# 'జనం బాట'

- నిజామాబాద్ జిల్లా నుంచి నాలుగు నెలల పాటు పర్యటన
- కేసీఆర్ ఫొటో లేకుండా, జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి

**హైదరాబాద్,అక్టోబర్25,**

జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక అడుగు వేశారు. 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించడం విశేషం. నేటి నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు, దాదాపు నాలుగు నెలల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ముఖ్యంగా, తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



## తెలుగు రచయిత్రిని వరించిన ప్రతిష్ఠాత్మక

# పురస్కారం

**ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం**

**హైదరాబాద్,అక్టోబర్25,**



ప్రముఖ తెలుగు రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరి ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని అందుకున్నారు. ప్రఖ్యాత ఒడియా రచయిత గోపీనాథ్ మహంతి రచించిన 'దాడిబుధ' నవలను 'ఈతచెట్టు దేవుడు' పేరుతో ఆమె తెలుగులోకి అనువదించినందుకు గాను ఈ గౌరవం దక్కింది. కోల్?కతాలోని జాతీయ లైబ్రరీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ పురస్కారం కింద రాజేశ్వరికి రూ. 50 వేల నగదు, తామ్రపత్రం అందజేసి సత్కరించారు.




## కొండాపూర్‌లో రూ.30 కోట్ల పార్కు స్థలం

# కబ్జా యత్నం భగ్నం

- కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో పార్కు స్థలం కబ్జా
- నకిలీ పత్రాలతో ప్లాట్లుగా విభజించి షెడ్లు వేసిన కబ్జాదారులు
- సంఘం ఫిర్యాదుతో రంగంలోకి దిగి ఆక్రమణలు తొలగించిన హైడ్రా

**హైదరాబాద్,అక్టోబర్25,**

హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన కొండాపూర్‌లో భారీ భూకబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు అడ్డుకున్నారు. రాఘవేంద్ర కాలనీలో పార్కు కోసం కేటాయించిన రూ.30 కోట్ల విలువైన 2,000 చదరపు గజాల స్థలాన్ని నిన్న స్వాధీనం చేసుకున్నారు.కబ్జాదారులు నిర్మించిన అక్రమ షెడ్లను తొలగించి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

## అప్రమత్తంగా

# ఉండండి

- 'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
- అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు

## మా లొంగుబాటు

# ద్రోహం కాదు

- మావోయిస్టు పార్టీ ఆరోపణలను ఖండించిన ఆశన్న
- సాయుధ పోరాట విరమణ నిర్ణయం బస్వరాజ్ బతికుండగానే జరిగింది
- బస్వరాజ్ రాసిన చివరి లేఖను కొందరు దాచిపెట్టారంటూ ఆరోపణ



**హైదరాబాద్,అక్టోబర్25**

తమ లొంగుబాటుపై మావోయిస్టు పార్టీ చేస్తున్న ఆరోపణలపై మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న (రూపేశ్) సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము కోవర్టులుగా పనిచేసి పార్టీకి ద్రోహం చేశామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సాయుధ పోరాటాన్ని విరమించాలనే నిర్ణయం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు (బస్వరాజ్) బతికుండగానే ఆయన నాయకత్వంలో తీసుకున్నదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు లొంగిపోయిన ఇతర మావోయిస్టులతో కలిసి ఆయన ఓ వీడియోను విడుదల చేశారు."మావోయిస్టు పార్టీ నుంచి ఎవరు బయటకు వచ్చినా ద్రోహులు అనడం పరిపాటి. అందుకే మొదట స్పందించవద్దని అనుకున్నాం. కానీ, పార్టీకి జరిగిన నష్టానికి మేమే కారణమని, కోవర్టులుగా పనిచేశామని ఆరోపించడంతో సమాధానం చెప్పాలని ఈ వీడియో చేస్తున్నాం"

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం,అక్టోబర్26,2025

# చిలకమ్మా తండా గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక



**- అధ్యక్షులుగా పాల్తీయ శ్రీనివాస్ నాయక్**
**- ఉప అధ్యక్షులుగా జాటోత్ రమేష్ నాయక్**

ఖానాపురం అక్టోబర్ 25 రాయల్ పోస్ట్

ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో చిలకమ్మా తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా పాల్తీయ శ్రీనివాస్ నాయక్,ఉప అధ్యక్షులు జాటోత్ రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సలహా దారులు బానోతు వెంకన్న నాయక్,బానోతు ఈర్య నాయక్,బానోతు మోహన్ నాయక్,దారావత్ శోభన్ నాయక్,బానోతు నజర్ నాయక్,దారావత్ గణేష్ నాయక్,దారావత్ జనార్దన్ నాయక్, బానోతు ప్రవీణ్ నాయక్, నవీన్ నాయక్,బానోతు సంతోష్ నాయక్, గుగులోతు నవీన్ నాయక్, బానోతు మాత్రు నాయక్, గుగులోతు గోపి నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# లంబాడీ జేఏసీ నూతన గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక





ఖానాపురం అక్టోబర్ 25 రాయల్ పోస్ట్

ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,జాటోత్ సదర్ లాల్,బాధవత్ బాలకిషన్ ఆధ్వర్యంలో బండ మీది మామిడి తండా,బుధరావుపేట టేకుల తండా,బోడియ తండ గ్రామలలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బండ మీది మామిడి తండా గ్రామ కమిటీ అధ్యక్షులుగా బానోతు వీరన్న నాయక్,ఉప అధ్యక్షులు బానోతు గణేష్ నాయక్ కో కన్వీనర్ బోడ రవి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ నాయక్,బోడ రవి నాయక్,బోడ హరిలాల్ నాయక్,జరుపుల రాజ్ కుమార్ నాయక్,బోడ శ్రీను నాయక్,నునావాత్ కీమా నాయక్,బోడ వెంకన్న నాయక్, అంగోత్ మోతిలాల్ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.బుధరావుపేట టేకుల తండా,బోడియ తండా గ్రామ కమిటీ అధ్యక్షులుగా బానోత్ రాంబాబు నాయక్,ఉప అధ్యక్షులు బానోత్ నాగేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ రాజేందర్ నాయక్,కార్యదర్శి లాకావత్ యాకన్న నాయక్,కో కన్వీనర్ బానోత్ నరేందర్ నాయక్,డి శంకర్ నాయక్,బి చందులాల్ నాయక్,వాంకుడోత్ వెంకన్న నాయక్ తండ వాసులు పాల్గొన్నారు.

# ఊడుగుల ఓంప్రకాష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు



**- పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట అక్టోబర్ 25 రాయల్ పోస్ట్

నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి ఊడుగుల రాంబాబు గౌడ్ కుమారుడు ఓంప్రకాశ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఓంప్రకాశ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు కడారి కుమారస్వామి, నర్సంపేట పట్టణ నాయకులు గిరగాని సాంబయ్య గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిలువేరు కొమ్మాలు, మారపాక రమేష్ ముదిరాజ్, మద్దెల సాంబయ్య గౌడ్,గోపగాని వెంకన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్, వక్కల రాజు లు పూలు వేసి నివాళులు అర్పించారు.

# భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా/వర్ధన్నపేట: అక్టోబర్ 25 రాయల్ పోస్ట్

వరంగల్ జిల్లా : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి ఆర్ ఓ విజయలక్ష్మి తో కలసి వర్ధన్నపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు మండలంలోని తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సకాలంలో సర్టిఫికెట్ల ప్రజలకు అందజేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎం ఎల్ యస్ పాయింట్ ద్వారా ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు వంటివి సరైన నాణ్యతతో, సరైన బరువుతో సరఫరా అవుతున్నాయో లేదో ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని డి ఎస్ ఓ, పౌర సరఫరాల డిఎం , తహశీల్దారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో యువ కీరటం



**- ఆశీర్వదించండి అండగా ఉంటా**
**- యువ నాయకుడు ముడుగుల శ్రీకాంత్**

రాయల్ పోస్ట్ న్యూస్ (మోటకొండూర్ రూరల్)అక్టోబర్ 25శనివారం

స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం ఇస్తే మన గ్రామా అభివృద్ధికై తోడుంటానని నిస్వార్ధంగా పనిచేసే, ప్రజల మన్నన పొందుతానని, గ్రామానికి సేవకుడిగా పని చేస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని దిలా వర్ పూర్ గ్రామానికి చెందిన యువకుడు ముడుగుల శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సర్పంచి గా గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆయనే అన్నారు.గెలిచిన తర్వాత అభివృద్ధి చేయకపోతే నిలదీసి హక్కు మీ అందరికీ ఉందని యువత కు అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ముడుగుల శ్రీకాంత్ అన్నారు.

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి**

రాయల్ పోస్ట్ న్యూస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి యం. ఏ అజీజ్ రిపోర్టర్ తుంగతుర్తి అక్టోబర్ 25/




అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సవంవేశంలో పాల్గొని మాట్లాడారు. వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలతో రైతాంగం అన్ని విధాలుగా నష్టపోయారని, కోసిన వరిచేలు ఐకేపీ కేంద్రాల్లో తడిసి ముద్దయ్యాయని, కోతకు వచ్చిన వరిచేలు గాలి వర్షాలతో నేలకు ఒరిగినాయని, చేతికి అందిన పంట వర్షాలతో నేలపాలైనాయని రైతాంగం దుఃఖంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి చేలు పత్తి ఏరకుండానే గింజలు మొలకెత్తి పాచిపోయిందని, అప్పుచేసి పంటలు పండిస్తే మొత్తం పంటలన్ని వర్షార్పణం అయినాయని ఆయన ఆవేదన చెందారు. తడిసిన పత్తి, వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు. సీసీఐ ద్వారా పత్తిని, ఐకెపి కేంద్రాల ద్వారా వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి వేర్పుల పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు





రాయల్ పోస్ట్ న్యూస్ తుంగతుర్తి అక్టోబర్ 25/

మండల పరిధిలోని పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామునుంచే భక్తులు మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో ఉన్న పుట్ట వద్ద పాలు, గుడ్లు, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగదేవత విగ్రహాలకు పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

### గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా

# హుజూర్నగర్‌లో మెగా జాబ్ మేళా

**- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

రాయల్ పోస్ట్ న్యూస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి యం. ఏ అజీజ్ రిపోర్టర్ హుజూర్నగర్ అక్టోబర్ 25/

తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు.శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేలాను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా







నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు.డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు .మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.

# నిరుద్యోగ సమస్య ను తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది..



**- మంత్రి ఉత్తమ్ కుమార్**

రాయల్ పోస్ట్ న్యూస్ సూర్యాపేట అక్టోబర్ 25/

మారుముల ప్రాంతాలలో ఉండే యువత చాలా మంది ఇంజనీర్ చదివిన హైదరాబాద్ వెళ్ళి ఎలా జాబ్ పొందాలో తెలియక ఇబ్బంది పడ్డారని అందుకే హుజూర్నగర్ పట్టణంకి కార్పొరేట్ 259 కంపెనీ లు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని ఈ రోజు చాలా మంది యువతి యువకులతో మాట్లాడితే ఇదే సమస్య చెప్పారని ఈ రోజు జాబ్ మేళా ద్వారా 3041 మందికి నియామక పత్రాలు ఇచ్చామని, 1533 మందిని షార్ట్ లిస్ట్ చేయటం జరిగిందని మొత్తం 4574 మందికి ఉద్యోగం పొందటంతో తాను సంతృప్తి చెందినానని నిరుద్యోగ సమస్య ను తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామరావు, చింతల లక్ష్మీనారాయణ రెడ్డి,తన్నీర్ మల్లిఖార్జున్, దొంగరి వెంకటేశ్వర్లు,కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ

# మహాసభను విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం అక్టోబర్ 25 రాయల్ పోస్ట్ న్యూస్

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ మహాసభను విజయవంతం చేయాలి ఈనెల 28న చౌటుప్పల్లో జరిగే తెలంగాణ కల గీత కార్మిక సంఘం 4వ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు గౌడ్ అన్నారు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల ప్రథమ మహాసభ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు గీత కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉండి పోరాడాలని కోరారు ప్రభుత్వాలు మారుతున్న గీత కార్మికుల సమస్యలు మాత్రం పట్టించుకోవడంలేదని గీత కార్మికులు కు సేఫ్టీ మోకులు అందించాలని గిత కార్మికులకు వృత్తిపరంగా ఏ సమస్యలు ఉన్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ముందు ఉండి తమ పోరాటానికి మద్దతుగా నిలుస్తుందని ప్రమాదవశాత్తు తాడిచెట్టిపైనుండి పడి మృతి చెందిన గీత కార్మికులకి 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చుటకు బీమా అమలు చేయాలని పెండింగ్లో ఉన్న బిల్లులు అమలు చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన ఎక్స్గ్రేషియా



10 లక్షల పెంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పూజారి సైదులు, గౌడ్ ఉపాధ్యక్షుడు సైదులు గౌడ్, బుచ్చయ్య గౌడ్, సంఘం నాయకులు అనంతుల దేవాంజి బొమ్మగాని లక్ష్మయ్య, రాచకొండ రమేష్,పోయపల్లి కంట్లం, సోమన్న, పరమేష్,సంపత్,యాదగిరి, నాగార్జున, పరమేష్,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికూతురుకు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకుల అండ

మర్కుక్ అక్టోబర్ 25 రాయల్ పోస్ట్ న్యూస్ :

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్రెడ్డి మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజ్ బి సి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మండల నాయకులు కలసి సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సోమొల్ల లలిత కూతురు అనూష వివాహానికి మండల నాయకులంతా కలిసి 21000/- రూపాయల నగదును ఉప సర్పంచ్ కనకయ్య వార్డు సభ్యులు పరశురాములు మల్లేశం, శేఖర్, శ్రీశైలంలు గ్రామస్తులు రామ్మోహన్ రెడ్డి, బాలచంద్రం, భాస్కర్, ధోని పరశురాములు కర్ణాకర్, దావీదు, వెంకటేష్, జహంగీర్, ఎల్లం, ప్రశాంత్ తదితరుల చేతుల మీదుగా అందించడం జరిగింది.



### ఎంబీబీఎస్ సీటు సాధించిన సైదా ఖాతేజా ఫాతిమా కు అభినందించిన

# టీడబ్ల్యూజేప వ్యవస్థాపక అధ్యక్షుడు టైగర్ అలీ నవాబ్






రాయల్ పోస్ట్ న్యూస్ కరీంనగర్ ,అక్టోబర్ 25::

ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబిబిఎస్ అడ్మిషన్ సీటును సాధించిన కరీంనగర్ పట్టణానికి చెందిన సయ్యద్ రిజ్వాన్, ఆయిషా ఫాతిమా దంపతుల కుమార్తె సైదా ఖాతేజా ఫాతిమా నీట్ పరీక్షలో 415 మార్కులు సాధించి, సురభి మెడికల్ కాలేజీలో "ఏ" కేటగిరిలో సీట్ సాధించినందుకు టీడబ్ల్యూజేఏ తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టైగర్ అలీ నవాబ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైదా ఖాతేజా ఫాతిమా ను ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఏ తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టైగర్ అలీ నవాబ్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యసాధనకు కృషి చేస్తూ తల్లిదండ్రుల,షహీన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ ఆశయాలను నిలబెట్టాలని ఆకర్షించారు. తల్లిదండ్రుల, షాహిన్ విద్యాసంస్థ ప్రోత్సాహంతో మెడికల్ సీట్ సాధించినట్లు, భవిష్యత్తులో వైద్య వృత్తిలో స్థిరపడి పేద రోగులకు సేవ చేయనున్నట్లు సైదా ఖాతేజా ఫాతిమా తెలిపారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
సోమవారం,ఆగస్టు11,2025

# సామూహిక షష్ఠి పూర్తి మహోత్సవం..



రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి అక్టోబర్ 25/

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో భువనగిరిలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక షష్ఠి పూర్తి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మొత్తం 400 జంటలు పాల్గొనగా, సుమారు 3,500 మంది భక్తులు హాజరయ్యారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కార్తీక వనభోజనాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి విచ్చేసిన భక్తులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకను దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మానేపల్లి రామారావు గారు తన పూర్తి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

**- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

రాయల్ పోస్ట్ న్యూస్ మిర్యాలగూడ అక్టోబర్ 25/

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి అనీ డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అగ్రవర్ణాలకే సముచిత స్థానం కల్పిస్తూ బీసీలను అణచివేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అగ్రవర్ణాలకే నామినేటెడ్ పదవులు పెద్ద సంఖ్య లో ఇచ్చిన సందర్భం బీసీలు గుర్తుంచుకోవాలన్నారు రాష్ట్రంలో అగ్రవర్ణ పాలన నడుస్తుంది తప్ప బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందడుగులు వేయడం లేదని ఆయన అన్నారు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్న ప్రభుత్వం అధ్యక్ష పదవుల లో అయినా బీసీలకు సముచిత స్థానం కల్పించకపోతే



స్థానిక ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన హెచ్చరించారు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్న రాజకీయ పార్టీ ల నాయకులు బీసీలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోని ఉన్నాయి అని ఆయన హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఏ ఎమ్మెల్యే గేలవాలన్నా బీసీల ఓట్లే అతి కీలకం అన్న విషయం కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలీ అనీ ఆయన అన్నారు కార్యక్రమంలో.. పగిడి జీడియా యాదవ్ ,పోలగాని వెంకటేష్ గౌడ్, జక్కా నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, నరేష్, శంకర్, మహేందర్, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి..

రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి అక్టోబర్ 24/

కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి శ్రామిక వర్గాన్ని విస్మరించి వారి శ్రమను ద్రోచి బడా కుబేరులకు అప్పచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగమే కార్మిక చట్టాలలో తీసుకువస్తున్న మార్పులు అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆరోపించారు. శనివారం రోజున భువనగిరి పట్టణ%శీ% లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం గోరేటి రాములు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని విచారం వ్యక్తం చేశారు. 4 లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం కలసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 31న జరిగే ఏఐటీయూసీ 106వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఏఐటీయూసీ పోరాట చరిత్రను అన్ని రంగాల కార్మికులకు, ప్రజలకు వివరించాలని, ఏఐటీయూసీ జెండా దిమ్మెలు ఉన్నచోట రంగులు వేసి తోరణాలతో అలంకరించి, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి, ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించాలని




అయన పిలుపునిచ్చారు. సమావేశంలో నూతనంగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన యానాల దామోదర్ రెడ్డి గారికి మరియు జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన చేడే చంద్రయ్య గార్లకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడే చంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ గొరిగే నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, ఇంజ హేమలత, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, చిలువేరు అంజయ్య, పల్లె శ్రీనివాస్, పుట్ట రమేష్, కౌన్సిల్ సభ్యులు ముంతాజ్ బేగం, దుబ్బాక సంజీవ, దాసరి లక్ష్మయ్య, పాపగళ్ల శంకరయ్య, గౌరవంతల శ్రీనివాస్, కళ్లెం సిద్దులు, సల్వద్రి రవీందర్, నిర్మల, సంధ్య, లక్ష్మి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో మాగంటి సునీత గోపీనాథ్ విజయం కోసం ఇంటింటి ప్రచారం




రాయల్ పోస్ట్ న్యూస్ జూబ్లీహిల్స్ అక్టోబర్ 25/

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గారిని గెలిపించేందుకు పార్టీ నాయకులు ప్రగతిశీలంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.శనివారం బోరబండ డివిజన్‌లోని క్లస్టర్-2, బూత్ నంబర్ 333 మరియు 322 పరిధిలో స్వరాజ్‌నగర్, బంజారా నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ, నర్సిరెడ్డి, తో పాటు స్థానిక బూత్ కమిటీ సభ్యులు, కుత్బుల్లాపూర్ మరియు భువనగిరి నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో పాల్గొన్న నాయకులు, మాగంటి సునీత గోపీనాథ్ అభ్యర్థిత్వానికి ప్రజల మద్దతు తెలిపి, అభివృద్ధి కొనసాగించేందుకు బిఆర్ఎస్ అభ్యర్థినే విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

# భారత్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డ్స్

రాయల్ పోస్ట్ న్యూస్ అక్టోబర్ 24

శేరిలింగంపల్లి, మాదాపూర్... మాదాపూర్ లోని టీ హబ్ లో బ్రెయిన్ ఓ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది.... ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కోర్డినేటింగ్ ఆఫీసర్ బుద్ధ చంద్రశేఖర్,జేఎన్టీయు కాకినాడ వైస్ ఛాన్సెలర్ శివ రామ కృష్ణ ప్రసాద్, బ్రెయిన్ ఓ విజన్ సీఈఓ గణేష్ నాగ్ దొడ్డి హాజరై కార్యక్రమన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.....ఈ సందర్భంగా బ్రెయిన్ ఓ విజన్ సీఈఓ గణేష్ నాగ్ దొడ్డి మాట్లాడుతూ,,,గత 5సంవత్సరాలనుండి భారత్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు..ప్రపంచంలోని ఎంతో మందిని చదువులో గొప్పగా తీర్చదిద్దిన గురువులను సత్కరించడం అనేది తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు..ఈ అవార్డ్స్ లో భాగంగా దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీ లనుండి 300మంది నామినేషన్స్ రాగ అందులో నుండి 250మందిని ఎంపిక చేసి అవార్డ్స్ అందచేశామన్నారు....దేశంలోని 20రాష్ట్రాల నుండి 12కేటగిరీలలో ఎంపికైన ప్రొఫెసర్స్ కు అవార్డ్స్ ఇచ్చి ఘనంగా సత్కారించమని తెలిపారు....వివిధ రంగాల్లో నిపుణులైన 14మంది ద్వారా ఈ అవార్డ్స్ అందచేసినట్లు తెలిపారు...అవార్డ్స్ లో భాగంగా 2లక్షల90వేల ఓట్లు రాగ అందులో అత్యధిక ఓట్లు సాధించిన వారికీ అవార్డ్స్ ఇచ్చినట్లు తెలిపారు....




# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి



**- చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి**

మెదక్ జిల్లా ప్రతినిధి, రాయల్ పోస్ట్ న్యూస్ అక్టోబర్ 25,

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు ఇందులో కేటగిరీ %ూ% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో%ు% నమోదు కాబడిన వారు, కేటగిరీ %ద్% లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %జ% లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %ణ% లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి %ూ% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి %జ%, క్యాటగిరి %ణ% లలోని ఓటర్లను కేటగిరి %ూ% కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారుజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ....స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా... దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ వీసీ లో అదనపు కలెక్టర్ నగేష్ లోమ్, ఆర్డీ వో లు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు, కలెక్టరెట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
సోమవారం,ఆగస్టు11,2025

# సంగుపల్లి ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు బట్టల పంపిణీ



గజ్వేల్ రాయల్ పోస్ట్ //
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు దాత హనుమంతకు గుప్తా 40 మంది పేద విద్యార్థులకు బట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి పుస్తకాలు, బట్టలు, పరీక్ష ప్యాడ్లు మరియు అవసరమైన విద్యా సామగ్రిని అందించి సహకరించాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.


# సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం

- ఏక్ బారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి
- సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం
- దేశం ముందు... ఆ తర్వాతే.ఏదైనా
- మేరా యువభారత్ కార్యక్రమంపై ప్రెస్ మీట్ లో
- మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు




మెదక్ జిల్లా ,రాయల్ పోస్ట్ న్యూస్ అక్టోబర్ 25,
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్ మెదక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్- మెదక్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావంపెంపొందించడంతోపాటు యువతి,యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువతి,యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచర , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ఠ భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# టీజేయు జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి కు ఘన సన్మానం



- తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు సదబోయిన ఎల్లయ్య

గజ్వేల్ అక్టోబర్ 25 రాయల్ పోస్ట్ న్యూస్ :/
తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడు స్వామి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి కు జిల్లా అధ్యక్షులు ఈ మధ్యకాలంలో అయిన సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి మాట్లాడుతూ, "సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేము. ప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, అన్యాయాలు వెలుగులోకి తెచ్చే బాధ్యత జర్నలిస్టులది అన్నారు ,తెలంగాణ ఉద్యమం మొదలుకుని రాష్ట్ర నిర్మాణం వరకు జర్నలిస్టులు ఎంతో కష్టపడి ప్రజల స్వరాన్ని ప్రపంచానికి వినిపించారు. ప్రతి ఉద్యమం విజయానికి జర్నలిస్టులే ప్రధాన కారణం" అని అన్నారు., "ప్రజల పక్షాన నిలబడి రాతలతో, మాటలతో న్యాయం కోసం పోరాడే జర్నలిస్టులకు సమాజం గౌరవం ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల భద్రత, స్వేచ్ఛ కాపాడడం అందరి బాధ్యత" అని తెలిపారు.ఈ సందర్భంగా టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, "జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు టీజేయూ అండగా ఉంటుంది. జిల్లాలో ప్రతి విలేకరి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తాము. ప్రజల సమస్యలు, బహుజన హక్కుల కోసం కూడా సమానంగా పోరాటం కొనసాగిస్తాము" అన్నారు.కార్యక్రమంలో టీజేయూ నాయకులు, జనసమితి ప్రతినిధులు, సామాజిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామ కోటి భక్త సమాజం ఆధ్వర్యంలో టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం

- జర్నలిస్టుల సేవలు సమాజానికి ఆదర్శం అవసరం
- భక్తి, సేవా భావంతో జర్నలిజం సాగాలి
- సత్యం అంకితభావమే నిజమైన భక్తి



రాయల్ పోస్ట్ న్యూస్ గజ్వేల్, అక్టోబర్ 24:
శ్రీరామ కోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయూ) జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం జరిగింది.ఇటీవల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా మరాఠీ కృష్ణమూర్తి ఎన్నికైన విషయం మనందరికీ తెలిసిందేశ్రీరామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ, "సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేమనీ. వారు సమాజసేవకులు, సత్యసంధులు. ప్రజల సమస్యలు, సామాజిక అన్యాయాలు, ప్రభుత్వ వైఫల్యాలు వెలుగులోకి తెచ్చి సమాజాన్ని మేల్కొల్పే బాధ్యత జర్నలిస్టులదన్నారు.ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చూపించేది జర్నలిస్టులే" అని అన్నారు., "దేశంలో భక్తి ధర్మం వెళ్ళు వెళ్ళేలా ప్రతి జర్నలిస్టు కూడా భక్తి మార్గంలో నడవాలి. భక్తి అంటే కేవలం పూజలు కాదు, భగవంతుని నమ్మకం, సత్యానికి అంకితభావం. భక్తితో నిండిన మనసు కలిగినవారికి మానసిక ధైర్యం వస్తుందన్నారు. ధైర్యంతోనే వ్యక్తి, సమాజం, దేశం ఎదుగుతుంది. భక్తి మార్గంలో నడిచే జర్నలిస్టులు ప్రజలకు నిజమైన మార్గదర్శకులు అవుతారు" అని తెలిపారు.ఈ సందర్భంగా టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, "జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి గౌరవం, భద్రత కోసం టీజేయూ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ సమాజానికి వెలుగునిచ్చే జర్నలిస్టులు భక్తి, సేవా భావంతో నడిస్తే సమాజం సన్మార్గంలో సాగుతుందన్నారు. జర్నలిజం అంటే కేవలం వార్తల సేకరణ కాదు, అది సేవా ధర్మం. భక్తి, నిజాయితీ, ధైర్యం ు ఈ మూడు విలువలతో పని చేస్తే ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది" అన్నారు."టీజేయూ జర్నలిస్టుల అండగా మాత్రమే కాదు, బహుజన హక్కుల పరిరక్షణలో కూడా పటిష్ఠంగా నిలుస్తుంది. ధార్మిక, సామాజిక, ప్రజా అంశాల్లో సమన్వయం అవసరం ఉంది. ఆ దిశగా భక్త సమాజం చేస్తున్న సేవలు ప్రశంసనీయం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్ గుప్తా ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు , బైరి ప్రభాకర్, రుద్రారం శ్రీకాంత్, భాను గౌడ్, తలకొక్కుల కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు,

# సిద్దిపేట డిసిసి పీఠం కోసం కాంగ్రెస్‌లో రగడ

- నర్సారెడ్డి కొనసాగుతారా? లేక కొత్త నాయకుడి పీఠారోహణ?
- ముగ్గురు బలమైన పోటీదారులు రంగంలో

గజ్వేల్ రాయల్ పోస్ట్ //
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవి చుట్టూ రాజకీయ రగడ మరింత వేడెక్కింది.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తుండగా, జిల్లాలో మాత్రం పార్టీకి ఊపు రాకపోవడంతో కొత్త నాయకత్వం అవసరమన్న అభిప్రాయం బలపడుతోంది.ప్రస్తుతం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అధ్యక్షుడిగా కొనసాగుతుండగా, పార్టీ బలోపేతం దృష్ట్యా ఆయన పదవిని మారుస్తారా? అన్నది ప్రధాన చర్చగా మారింది.






## ముగ్గురు పోటీదారులు బరిలో...

డిసిసి అధ్యక్ష పీఠం కోసం ముగ్గురు బలమైన అభ్యర్థుల పేర్లు కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తున్నాయి.మద్దూర్ మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఈ జాబితాలో ఉన్నారు.ఈ ముగ్గురూ గత ఐదేళ్లుగా కాంగ్రెస్ కష్టకాలంలోనూ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన నేతలుగా గుర్తింపు పొందారు.ప్రజా సమస్యలపై వీరి చురుకైన పాత్ర, ప్రజాసేవా కార్యక్రమాలు, స్థానిక స్థాయిలో బలమైన మద్దతు వీరి అవకాశాలను పెంచుతున్నాయి.

## నర్సారెడ్డికి అనుభవం ఉంది కానీ...

జిల్లా కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన నర్సారెడ్డికు అనుభవం ఉన్నా, పార్టీ బలహీనతపై విమర్శలు మళ్లీ తెరపైకి వచ్చాయి.జిల్లాలో పార్టీ కార్యక్రమాలు నీరసంగా సాగడం, కార్యకర్తలతో తగిన అనుసంధానం లేకపోవడం, గ్రూపు రాజకీయాలు పెరగడం వంటి అంశాలు ఆయన కొనసాగింపుపై ప్రశ్నలు తెరలేపుతున్నాయి.అయితే ఆయన అనుభవం, గజ్వేల్ నియోజకవర్గంలో నెట్వర్క్ బలంగా ఉండడం వలన మళ్లీ కొనసాగించే అవకాశం ఉన్నట్లు వర్గాలు చెబుతున్నాయి.

## యువ నాయకత్వం అవసరమనే స్వరం..

రాష్ట్ర రాజకీయాల్లో యువతకు అవకాశాలు పెరుగుతున్న వేళ, జిల్లాలో కూడా కొత్త నాయకత్వం తీసుకురావాలని స్థానిక నేతలు కోరుతున్నారు.గిరి కొండల్ రెడ్డి గ్రామీణ స్థాయిలో బలమైన పట్టు కలిగిన నేత.పూజల హరికృష్ణ సిద్దిపేట పట్టణంలో చురుకైన నేతగా గుర్తింపు పొందారు.ఆంక్ష రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయిలో చురుకుగా వ్యవహరిస్తూ మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న వాదనతో బలమైన మద్దతు పొందుతున్నారు.

## వర్గాలు కాంగ్రెస్‌కు సవాలే...

జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్ మూడు వర్గాలుగా విభజమైందని సమాచారం.గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో వేర్వేరు వర్గాలు తమ ఆధిపత్యం చూపేందుకు ప్రయత్నిస్తున్నాయి.నామినేటెడ్ పోస్టులు, బోర్డు పదవులు రాకపోవడం, కార్యకర్తలకు గుర్తింపు దక్కకపోవడం వలన అసంతృప్తి పెరిగి వర్గపోరు బహిరంగమైంది.ఈ పరిణామాల వల్ల జిల్లాలో కాంగ్రెస్ బలహీనపడుతుందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏఐసీసీ పరిశీలనలో కీలక నిర్ణయం..

జిల్లా డిసిసి అధ్యక్ష పదవి నియామకంపై ఏఐసీసీ పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర నాయకులతో సమీక్ష జరుపుతోంది.జిల్లా నాయకుల సేవలు, ప్రజాదరణ, గ్రూపు రాజకీయాల స్థాయి, స్థానిక సమీకరణాలను పరిగణలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకోనుంది.పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, మరో వారం రోజుల్లో తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.రాజకీయంగా కీలక జిల్లా సిద్దిపేట జిల్లా తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన ప్రాంతం.మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు స్వస్థలం కావడం, దుబ్బాకలో బీజేపీ బలపడటం వల్ల కాంగ్రెస్‌కు ఇక్కడ పునాదులు బలపరచడం అత్యవసరమైంది.కాబట్టి డిసిసి అధ్యక్షుడి నియామకం కేవలం ఒక పదవి భర్తీ కాదు %-%జిల్లాలో పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే ముఖ్య రాజకీయ నిర్ణయంగా పరిగణించబడుతోంది.

## అధిష్ఠానం నిర్ణయం పై పార్టీ భవిష్యత్తు...

డిసిసి పీఠం దక్కేది ఎవరికన్నదానిపై ఇప్పుడు సిద్దిపేట కాంగ్రెస్ నేతలే కాదు, రాష్ట్ర నాయకత్వం కూడా గమనిస్తోంది.నర్సారెడ్డి కొనసాగుతారా? లేక గిరి కొండల్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఆంక్ష రెడ్డిలలో ఎవరైనా కొత్త నాయకత్వాన్ని చేపడతారా?ఈ నిర్ణయం జిల్లాలో కాంగ్రెస్ పునరుత్థానానికి బాటవేస్తుందా, లేక వర్గపోరుతో మరింత విభజన తెస్తుందా?మరో వారం రోజుల్లో ఈ ప్రశ్నకు సమాధానం వచ్చే అవకాశం ఉంది.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
సోమవారం,ఆగస్టు11,2025

# కల్తీమయం..రోగాల భయం...

**- తినే ప్రతి తిండిలో కల్తీ పాలు, నీళ్లు, నూనెల్లోనూ కల్తీ**
**- నిద్రావస్థలో ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అధికారులు**



నకిరేకల్, అక్టోబర్24 : మంచి ఆహారం తీసుకుంటే మనిషికి బలం, ఆయుష్షు పెరుగుతాయి. కానీ ఇప్పుడు తినడానికి మంచి ఫుడ్ ఎక్కడ దొరుకుతోంది? ఎటు చూసినా కల్తీలే. తాగే నీళ్లు, పాల నుంచి ఆహార పదార్థాలు, దవాఖాన్లలో మందులు.. చివరికి ముఖానికి పూసుకునే క్రీములు కూడా కల్తీ అయిపోతున్నాయి. ఇందు గలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు చాలా ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బ తింటోంది.జీవనశైలిలో వచ్చిన మార్పులతో ఆహారపు అలవాటు కూడా మారిపోయాయి. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది ఇంటి భోజనం కంటే హెూటళ్లు, డాబాలు, రెస్టారెంట్లు, బేకరీ ఫుడ్ కే మక్కువ చూపుతున్నారు. వారంతాల్లో చాలామంది కుటుంబాలతో సహా బయటకు వెళ్లి బిర్యానీలు, స్పైసీ ఫుడ్ , బేకరీ ,తినేందుకు ఇష్టపడుతున్నారు. కానీ హెూటల్ నిర్వాహకులు మాత్రం డబ్బులు తీసుకోని ఆహారం పేరుతో అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారు.నిల్వ ఉన్న పదార్థాలు, పలు రసాయనాలతో చేసిన వంటకాలు వడ్డిస్తూ జనం ప్రాణాలతోఆడుకుంటున్నారు.పంట పండటానికి కారణమయ్యే విత్తనాలే నకిలీ. పంట బాగా పండాలని వేసే ఎరువులు నకిలీ.. ఇలా అన్నీ కల్తీమయమైపోయి ప్జలుఅనారోగ్యంపాలవుతున్నారు. బ్రాండెడ్లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు కల్తీ వస్తువులను మార్కెట్లో నింపేస్తున్నారు.ఆహార కల్తీని, నకిలీల తయారీని అరికట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ అధి కారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ప్రజలు నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల నామమాత్ర దాడులతో కల్తీ కేటుగాళ్లకు కలిసి వస్తోంది. ఆహార పదార్థాల కల్తీ రోజురోజుకూ పెచ్చు మీరుతోంది. అక్రమార్కులకు తెర లేపుతున్నారు. ప్రధానంగా వంట నూనెలు, పాలు, పెరుగు, నెయ్యి, అల్లం వెల్లుల్లి పేస్టు, మసాలాలు, టీ పౌడర్, ఉప్పు, పప్పులు, పసుపు, కారం, బియ్యం, మందులు, పండ్లు, స్వీట్స్, క్రీములు ఇలా చెప్పుకుంటు పోతే సర్వం కల్తీమయం చేస్తున్నారు.హెూటళ్లు, స్ట్రీట్ ఫుడ్ తయారీకి ఉపయోగించే నూనెలు, పిండి, మసాలాలు తదితర వస్తువులు చాలా మట్టుకు కల్తీవే. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందేందుకు చిరు వ్యాపారులు కల్తీ సరుకులను విరివిగా వాడుతుంటారు. స్థానికంగా ప్యాక్ చేసి అమ్మే కొన్ని వస్తువులు, పదార్థాలు ఎక్కడ, ఎవరు, ఎప్పుడు తయారు చేస్తున్నారో కూడా తెలియడం లేదు. కానీ మార్కెట్లో మాత్రం యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు.ఈ మధ్య కాలంలో ప్రజలు బయట హెూటళ్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లలో తినేందుకు మక్కువ చూపుతుండడంతో చిన్నచిన్న హెూటళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దాబాలు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్లు, తోపుడు బండ్లపై టిఫిన్ సెంటర్లు, తినుబండారాలు, మిక్చర్ , జిలేబి, మిర్చి బజ్జీలు పాయింట్లు తదితర చోట్ల కల్తీ వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.ప్రధానంగా దాబా హెూటళ్లు, బిర్యానీ, ఫాస్ట్ఫుడ్ సెంటర్లలో నాసిరకం/కల్తీ వస్తువులు, కల్తీ నూనె ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు తనిఖీలు చేయడం లేదు. తనిఖీలు చేసినా తీసుకునే చర్యలు శూన్యమే.ఆయిల్ మాయలు... నాణ్యతాఏదీ..? సాధారణంగా ఇంట్లో చేసే ప్రతి ఆహారపదార్థంలోనూ వంట నూనె తప్పనిసరి. అందులోనూ ఎన్నో రకాల నూనెలు, ఎన్నో కంపెనీలు, మరెన్నో బ్రాండ్లు మార్కెట్లలో కనిపిస్తూ ఉంటాయి.నకిరేకల్ పట్టణంలోనే కాదు వివిధ ప్రాంతాల్లో నూనెలో భారీగా కల్తిమయం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లీ నూనెలో నూటికి 80% శాతం. కల్తీమయం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.నాలుగు కేజీల పల్లీలు పట్టిస్తే కేవలం కేజీ నూనె మాత్రమే లభిస్తుంది. కేజీ పల్లీల ఖరీదు 120 రూపాయలు. అంటే మొత్తం నాలుగు కేజీల పల్లీల ఖరీదు 480 అవుతుంది కానీ మార్కెట్లో ,నూనె మిల్లులో పల్లీ నూనె కేవలం 160 నుండి 200 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఇది ఎలా సాధ్యం .. పల్లీ నూనె కాదు, పామాయిల్ , ఇతర బ్రాండ్లకు చెందిన లోకల్ నూనే భారీగా కల్తిమయం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.నూనె మిల్లులో కుల్లగా నూనె విక్రయించొద్దని నిబంధనలు ఉన్నా విచ్చలవిడిగా అమ్మకాలుజరుగుతున్నాయి. హైదరాబాదు ఇతర ప్రాంతాల నుండి ట్యాంకీలకొద్దీ నూనె దిగుమతి చేసుకొని ఇష్టానుసారంగా నూనెను విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ బ్రాండ్లకు చెందిన అట్టాలను, కవర్లను, క్యాన్లను కొనుగోలు చేసి ఆ బ్రాండ్ల పేరుతో కల్తీ ఆయిల్ ను లోకల్ గా తయారుచేసివిక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంతా జరుగుతున్న నియంత్రించే వారే కరువయ్యారని అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వాడిన నూనెలే మళ్లీ వాడకం పేరున్న హెూటళ్లు మొదలు స్వీట్ ఫుడ్స్, చిరు వ్యాపారాలు మిర్చిబండి, టిఫిన్స్, కర్రీ పాయింట్స్ తయారీదారుల వరకూ ఒకసారి వాడిన నూనెను తిరిగి వాడకూడదనే నిబంధనలున్నా రోజుల తరబడి ఇంకిపోయేదాకా అవే నూనెలు వాడుతున్నారు. అడుగున మడ్డి కట్టిన నూనెలోనే వేయించడం, కూరలు, చెట్నీ, సాంబార్లకు వాడుతున్నారు. పాల ఉత్పత్తులు, బ్రెడ్ వంటి వస్తువులు వారం రోజులు కూడా నిల్వ ఉండవు. తయారైన రోజు నుంచి వారంలోపే వాడేయాలి. అలాంటిది కొన్ని నాన్ బ్రాండెడ్ వస్తువులపై తయారీ తేదీ వేయకుండానే విక్రయిస్తున్నారు. బేకరీల్లో పఫ్, బిస్కెట్లు, స్వీట్లు నాణ్యతలేనివి అమ్ముతున్నారు.

# కివీస్‌పై భారత్ ఘన విజయం.. సెమీ ఫైనల్ బెర్త్ ఖరారు

**డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 53 పరుగుల తేడాతో గెలుపు**
**ఈ గెలుపుతో సెమీ ఫైనల్‌కు అర్హత సాధించిన టీమిండియా**
**పోరాడిన కివీస్ బ్యాటర్లు హాలిడే, గేజ్.. వృథా అయిన అర్ధ శతకాలు**
**శతకాలతో కదం తొక్కిన స్మృతి మంధాన, ప్రతీక రావల్**



మహిళల ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు అదరగొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించి న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా ఓవర్లు కుదించిన ఈ మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 53 పరుగుల తేడాతో గెలిచి సెమీ ఫైనల్‌లో అడుగుపెట్టింది. భారత బ్యాటర్లు స్మృతి మంధాన (109), ప్రతీక రావల్ (122) శతకాలతో చెలరేగగా, కివీస్ బ్యాటర్లు బ్రూక్ హాలిడే (81), ఇసబెల్లా గేజ్ (65 నాటౌట్) పోరాడినా ఫలితం లేకపోయింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 49 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 340 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ స్మృతి మంధాన కేవలం 95 బంతుల్లో 109 పరుగులు చేయగా, ప్రతీక రావల్ 134 బంతుల్లో 122 పరుగులతో నిలకడగా ఆడింది. చివర్లో జెమీమా రోడ్రిగ్స్ కేవలం 55 బంతుల్లోనే 76 పరుగులు చేసి అజేయంగా నిలవడంతో భారత్ భారీ స్కోరు సాధించింది.భారత ఇన్నింగ్స్ 48వ ఓవర్ తర్వాత వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించారు. అనంతరం న్యూజిలాండ్ లక్ష్య ఛేదనకు ముందు మరోసారి వర్షం పడటంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం లక్ష్యాన్ని 44 ఓవర్లలో 325 పరుగులుగా నిర్ధారించారు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ సుజీ బేట్స్ (1) వికెట్‌ను క్రాంతి గౌడ్ తీయగా, దూకుడుగా ఆడుతున్న జార్జియా ప్లిమ్మర్ (30)ను రేణుకా సింగ్ పెవిలియన్ పంపింది. ప్రపంచకప్ తర్వాత రిటైర్ కానున్న కెప్టెన్ సోఫీ డివైన్ (6) కూడా విఫలం కావడంతో కివీస్ 59 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అమేలియా కెర్ (45) కాసేపు పోరాడినా, ఆమె ఔటయ్యాక జట్టు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది.ఈ దశలో బ్రూక్ హాలిడే (81), ఇసబెల్లా గేజ్ (65 నాటౌట్) అద్భుతంగా పోరాడారు. ముఖ్యంగా గేజ్ కేవలం 39 బంతుల్లోనే తన తొలి వన్డే అర్ధ శతకాన్ని నమోదు చేసింది. వీరిద్దరూ పోరాడినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చివర్లో భారీ షాట్‌కు యత్నించి హాలిడే ఔట్ కావడంతో కివీస్ ఆశలు ఆవిరయ్యాయి. దీంతో న్యూజిలాండ్ 44 ఓవర్లలో 8 వికెట్లకు 271 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

# ప్రయి'వేటు'కు పగ్గాలు!




ఎలాంటి అడ్డదారులు తొక్కయినా ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటుపరం చేయాలని పగ పట్టినట్టు పన్నాగాలకు తెగిస్తోంది కేంద్ర ప్రభుత్వం! ఈ ప్రయత్నాల వరసలో తాజా కుతంత్రమే బ్యాంకుల ఉన్నత స్థానాల్లో ప్రయివేటు వ్యక్తులను కూర్చోబెట్టాలని చేసిన నిర్ణయం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)లో మేనేజింగ్ డైరెక్టర్ (ఎమ్డీ) పదవిలోకి నేరుగా ప్రయివేటు వ్యక్తిని నియమించటం ద్వారా ఈ ప్రక్రియను ఆరంభించాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసింది. ఏ సంస్థలోనైనా దశాబ్దాలు తరబడిన అనుభవమూ, సంస్థాగతమైన అనుబంధమూ ఉన్న నిపుణులు ఉన్నత స్థానాల్లో నియమితులై, సంస్థ అభివృద్ధికి పాటు పడడం సహజం. మన ప్రభుత్వ బ్యాంకింగు రంగమూ ఇన్నేళ్లూ అలాగే నడుస్తూ, ఎదుగుతూ వచ్చింది. అలాంటి చోట ఆ సంస్థతో ఎలాంటి సంబంధమూ లేని వ్యక్తులను తీసుకొచ్చి, ఉన్నత స్థానాల్లో ఆసీనులను చేయటం ఎవరిని ఉద్ధరించటానికి? ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రయివేటు పెత్తనానికి గొడుగులెత్తటం ఎవరి ప్రయోజనాలు నెరవేర్చటానికి? మోడీ ప్రభుత్వం చాలా కాలంగా ప్రభుత్వ బ్యాంకులను ప్రయివేటుపరం చేయటానికి ఉబలాటపడుతోంది. మన దేశ నిర్దేశిత విధానాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు అడ్డుపడుతుండటంతో– ఏదో ఒక రూపంలో తన పంతం నెగ్గించుకోవటానికి ఇప్పుడు కొత్త ఎత్తుగడ వేసింది. విదేశీ ఫైనాన్స్ సంస్థలకు, కార్పొరేటు శక్తులకు మన బ్యాంకులను అనుకూల వేదికలుగా మార్చటానికే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్న చట్టాల్లో ఎలాంటి మార్పులూ చేయకుండానే ఏకపక్షంగా ఉత్తర్వులివ్వటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని బ్యాంకు సంఘాలు పేర్కొంటున్నాయి.దేశ సామాన్య ప్రజల వ్యాపార, వ్యవసాయ, మదుపు పొదుపు అవసరాలన్నిటినీ– అత్యంత ఆవశ్యకంగా నెరవేర్చే ఉద్దేశంతోనే బ్యాంకుల జాతీయీకరణ జరిగింది. ఆ దిశగా కృషి చేస్తూ జాతీయ బ్యాంకులు అంచెలంచెలుగా విస్తరించాయి. ఏటా రూ.250 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. ఇంత బలంగా, స్థిరంగా నడుస్తున్న బ్యాంకింగు రంగాన్ని నిర్వీర్యం చేయటానికి నయా ఉదారవాద కాలంలో చాలా అడ్డగోలు విధానాలు ప్రవేశించాయి. అనేక ప్రయివేటు, కార్పొరేటు బ్యాంకులు రంగంలోకి వచ్చాయి. అవన్నీ బడా బాబుల సేవలో తరిస్తుంటే– ఇప్పటికీ మధ్య తరగతికి, రైతాంగానికి, మహిళలకు తక్కువ వడ్డీ రుణాలను ప్రభుత్వ రంగ బ్యాంకులే సమకూరుస్తున్నాయి. వివిధ ప్రభుత్వ, ప్రయివేటు వ్యవస్థల స్థాపనకు, నిర్వహణకూ నిధులను అందిస్తున్నాయి. రాజకీయ అండ ఉన్న పారిశ్రామికవేత్తలు వేల కోట్ల రుణాలను ఎగవేయటం, ఆ మొత్తాలను బ్యాంకులు మాఫీ చేసి, ఉపశమనం కలిగించటం పాలక పెద్దల ఒత్తిళ్లతో సాగుతోంది. అలాంటి నిర్ణయాలకు ఎలాంటి అడ్డంకీ లేకుండా ఇప్పుడు తీసుకొచ్చిన ప్రయివేటు పెత్తనం ఉపయోగపడుతుంది.వడ్డించిన విస్తరి లాంటి ప్రభుత్వరంగ బ్యాంకింగ్‌లోకి ప్రవేశించటానికి విదేశీ ఫైనాన్స్ సంస్థలు చాలా కాలంగా ఆత్రుత పడుతున్నాయి. మన బ్యాంకింగ్‌లో విదేశీ సంస్థలకు 15 శాతం వరకూ వాటా ఉండొచ్చనన్న సడలింపును ఉదారవాద విధానాల్లో భాగంగా తీసుకొచ్చారు. ఇప్పుడు దానిని కూడా తోసిరాజని ఐడిబిఐని ఒక విదేశీ సంస్థకు అమ్మటానికి ఇటీవల ప్రయత్నాలు జరిగాయి. కేథలిక్ సిరియన్ బ్యాంకులో 51 శాతం వాటాలను ఫెయిర్ ఫాక్స్ అనే విదేశీ సంస్థ రూ.1200 కోట్లకు కైవశం చేసుకొంది. కొద్ది రోజులకే తన వాటాలో 9.72 శాతాన్ని రూ.600 కోట్లకు అమ్ముకొంది. లాభాల కోసమే పెట్టుబడి అన్న వ్యాపార సంచలత మన బ్యాంకింగ్ వ్యవస్థ సామాజిక బాధ్యతను చాలా వేగంగా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉంది. 2008 నాటి అమెరికా సంక్షోభంలో బ్యాంకుల పతనం గురించి తెలిసిందే! అప్పట్లో ఆ సెగ ఎంతమాత్రం మన దేశానికి తగలకపోటానికి కారణం సుస్థిరమైన, భద్రమైన మన బ్యాంకింగ్ విధానమే! విదేశీ సంస్థలకు, కార్పొరేట్లకు స్థానం కల్పిస్తే ఆ భద్రతకు భంగం కలుగుతుంది. ప్రజలతో, రైతులతో, చిన్న వ్యాపారులతో ఉన్న సహకార బంధం తెగిపోయే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి– బ్యాంకులను నిర్వీర్యం చేసే ప్రయివేటు చొరబాటును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి.మన దేశ నిర్దేశిత విధానాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు అడ్డుపడుతుండటంతో– ఏదో ఒక రూపంలో తన పంతం నెగ్గించుకోవటానికి ఇప్పుడు కొత్త ఎత్తుగడ వేసింది. విదేశీ ఫైనాన్స్ సంస్థలకు, కార్పొరేటు శక్తులకు మన బ్యాంకులను అనుకూల వేదికలుగా మార్చటానికే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్న చట్టాల్లో ఎలాంటి మార్పులూ చేయకుండానే ఏకపక్షంగా ఉత్తర్వులివ్వటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని బ్యాంకు సంఘాలు పేర్కొంటున్నాయి.దేశ సామాన్య ప్రజల వ్యాపార, వ్యవసాయ, మదుపు పొదుపు అవసరాలన్నిటినీ– అత్యంత ఆవశ్యకంగా నెరవేర్చే ఉద్దేశంతోనే బ్యాంకుల జాతీయీకరణ జరిగింది. ఆ దిశగా కృషి చేస్తూ జాతీయ బ్యాంకులు అంచెలంచెలుగా విస్తరించాయి. ఏటా రూ.250 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. ఇంత బలంగా, స్థిరంగా నడుస్తున్న బ్యాంకింగు రంగాన్ని నిర్వీర్యం చేయటానికి నయా ఉదారవాద కాలంలో చాలా అడ్డగోలు విధానాలు ప్రవేశించాయి. అనేక ప్రయివేటు, కార్పొరేటు బ్యాంకులు రంగంలోకి వచ్చాయి. అవన్నీ బడా బాబుల సేవలో తరిస్తుంటే– ఇప్పటికీ మధ్య తరగతికి, రైతాంగానికి, మహిళలకు తక్కువ వడ్డీ రుణాలను ప్రభుత్వ రంగ బ్యాంకులే సమకూరుస్తున్నాయి.

# ఆఖరికి దీనిపైనా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది: మంత్రి పయ్యావుల

ర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రతిపక్ష వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధిత కుటుంబాలు తీవ్ర దుఃఖంలో ఉంటే, వైసీపీ మాత్రం శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శుక్రవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌నెస్, పర్మిట్లపై వైసీపీ నాయకులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేశవ్ విమర్శించారు. మార్చి నెలలో ఇచ్చిన ఒక సర్టిఫికెట్‌ను చూపిస్తూ, బస్సుకు అర్హత లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి ఆ బస్సుకు 2027 వరకు పర్మిట్ చెల్లుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన అసలు పత్రాలను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు."బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే, వారికి అండగా నిలవాల్సింది పోయి.. ఇలాంటి సమయంలో రాజకీయ లబ్ధి కోసం పాకులాడటం సిగ్గుచేటు" అని పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆ రెండు తప్ప, గూగుల్ ఎకోసిస్టం ఉత్పత్తులు అసాధ్యమేమీ కాదు:

# పర్‌ప్లెక్సిటీ సీఈవో అరవింద్ శ్రీనివాస్

**- స్పందించిన అరవింద్ శ్రీనివాస్**
**- గూగుల్ మ్యాప్స్, యూట్యూబ్‌ను దాటడం అత్యంత కష్టం, అసాధ్యమని వెల్లడి**
**- మిగతా ఉత్పత్తులు కష్టమైనా అసాధ్యమేమీ కాదన్న అరవింద్ శ్రీనివాస్**




గూగుల్ ఎకోసిస్టంలోని పలు ఉత్పత్తులను మళ్లీ క్రియేట్ చేయడం కష్టమే అయినప్పటికీ, అసాధ్యం కాదని ఏఐ ఆధారిత సెర్చ్ంజన్ 'పర్‌ప్లెక్సిటీ' సీఈవో అరవింద్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. అయితే, గూగుల్ మ్యాప్స్, యూట్యూబ్‌లను అధిగమించడం మాత్రం అత్యంత కష్టమని, అది అసాధ్యం కూడా కావచ్చని ఆయన పేర్కొన్నారు.మిగిలిన గూగుల్ ఉత్పత్తులు కష్టమైనప్పటికీ అసాధ్యం కాదని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. గూగుల్ ఉత్పత్తులను ఉద్దేశించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.గూగుల్ ఎకోసిస్టంలోని యాప్స్ జాబితాను ఒక యూజర్ పోస్ట్ చేస్తూ, ఏ స్టార్టప్ కూడా వీటిని ఓడించలేదని పేర్కొన్నాడు.దీనికి సమాధానంగా అరవింద్ శ్రీనివాస్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందించారు. కొంతమంది గూగుల్ ఎకోసిస్టంను ఎందుకు భర్తీ చేయలేమో వివరిస్తే, మరికొందరు భవిష్యత్ టెక్ మార్పులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



## బిగ్ టెక్, అమెరికా యుద్ధ పరిశ్రమలది వీడని బంధం



అమెరికా రక్షణ శాఖ (పెంటగన్)కు, గూఢచారి సంస్థ (ఎన్ఎస్ఏ)కు ప్రపంచంలోని అతి పెద్ద టెక్ కంపెనీలు బాగా విశ్వసించదగిన కాంట్రాక్టర్లుగా పనిచేస్తున్నాయి. ఇదేమీ ఆశ్చర్యం కలిగించే విషయం కాదు. అమెజాన్ వెబ్ సర్వీసు సీఐఏ డేటాను భద్రపరుస్తుంది. మైక్రోసాఫ్ట్ అజుర్ అమెరికా రక్షణ వ్యవస్థలకు సాంకేతిక మద్దతు కల్పిస్తుంది. గూగుల్ సైనిక కృత్రిమ మేధ ప్రాజెక్టులపై కలిసి పనిచేస్తుంది. పలంటీర్ గూఢచారి సంస్థల కోసం రూపొందించిన సాధనం. ఈ విధంగా, బిగ్ టెక్, సైనిక, పరిశ్రమల, గూఢచారి వ్యవస్థల కలయిక పూర్తయింది. ఈ ప్రాజెక్టు ఇజ్రాయిల్‌లో మాత్రమేగాక ప్రపంచవ్యాప్తంగా ఉంది. పర్యవేక్షణ, లక్ష్యాల నిర్దేశన, ప్రజలపై నిఘా ద్వారా ఈ కంపెనీలు లాభాలు పొందుతున్నాయి. అయితే ప్రతిఘటన ఆగలేదు. కొనసాగుతోంది. గూగుల్, అమెజాన్ లోని కొంతమంది ఉద్యోగులు ఈ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా గొంతెత్తుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు, విశ్వవిద్యాలయాలు యుద్ధ లబ్ధిదారులతో సంబంధాలు తెంచుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మానవ హక్కుల సంస్థలు ఈ కార్పొరేట్ నేరాలను ప్రపంచం ముందు పెడుతున్నాయి. పాలస్తీనాలో ప్రజలు చూపిస్తున్న అచంచల పోరాట పటిమ, ఏ యంత్ర మేధస్సు తొలగించలేని ఆత్మస్థైర్యానికి నిదర్శనం. అయితే ఈ ప్రతిఘటన ఇంకా విస్తృతం కావాలి. ఈ డిజిటల్ యుద్ధ వ్యాపారులను ఎదుర్కోవాలి. ఈ విషయాలన్నింటి కలిపి చూస్తే, అమెరికా సామ్రాజ్యవాదానికి ఇజ్రాయిల్ ఒక ప్రయోగశాలగా మారిందనిపిస్తుంది. పాలస్తీనియన్లపై ప్రయోగించిన ప్రతి ఆక్రమణ పద్ధతి తరువాత ప్రపంచానికి ఎగుమతి అవుతోంది. ఉదాహరణకు, వెస్ట్ బ్యాంక్‌లో మొదట ఉపయోగించిన "ప్రిడిక్టివ్ పోలీసింగ్" (అంటే ముందుగానే నేరాలను అంచనా వేసే సాఫ్ట్‌వేర్)ను ఇప్పుడు అమెరికా పోలీసు శాఖలకు అమ్ముతున్నారు. ఈస్ట్ జెరూసలెంలో మొదట ఉపయోగించిన బయోమెట్రిక్ చెక్ పాయింట్లు ఇప్పుడు అమెరికా–మెక్సికో సరిహద్దులో కనిపిస్తున్నాయి. గాజాలో పరీక్షించిన కృత్రిమ మేధ ఆధారిత నిఘా వ్యవస్థలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా నియంత ప్రభుత్వాలకు అమ్ముతున్నారు. బిగ్ టెక్ కంపెనీలకు (మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, పలాంటిర్) ఇజ్రాయిల్ ఒకవైపు పెద్ద కస్టమర్, మరోవైపు ఆ కంపెనీలు తమ టెక్నాలజీలను పరీక్షించుకునే లేబరేటరీ. ఈ కంపెనీలు ఇజ్రాయిల్ సైనిక వ్యవస్థలో భాగమై, అణచివేత టెక్నాలజీలను కలిసి అభివృద్ధి చేస్తాయి. తరువాత అవి ప్రపంచమంతా అమ్ముకునే ఉత్పత్తులవుతాయి. ఆ కారణంగా గాజాలో జరుగుతున్న విధ్వంసం కేవలం రాజకీయ ప్రాజెక్టు మాత్రమే కాదు. గూఢచర్యం, యుద్ధం, సామూహిక హత్యలను వ్యాపారంగా మార్చే నమూనాగానూ మారింది.


## కాలిపోయిన కావేరి బస్సును లాగుతూ బోల్తాపడిన క్రేన్... డ్రైవర్ కు గాయాలు



- కాలిపోయిన కావేరి బస్సును తొలగిస్తుండగా ఘటన
- అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తాపడిన భారీ క్రేన్
- ఈ ప్రమాదంలో క్రేన్ డ్రైవర్‌కు గాయాలు
- వెంటనే ఆసుపత్రికి తరలించిన అధికారులు
- బస్సు ప్రమాదంలో 19 మంది మృతి

కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపిన కావేరి బస్సు ప్రమాద స్థలంలో మరో ఘటన చోటుచేసుకుంది. కాలిపోయిన బస్సును రోడ్డు పైనుంచి తొలగిస్తుండగా, దానిని లాగుతున్న క్రేన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో క్రేన్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే, చిన్నటేకూరు వద్ద దగ్ధమైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును రోడ్డు పక్కకు తరలించేందుకు అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బస్సును క్రేన్‌తో లాగుతుండగా, బరువు కారణంగా క్రేన్ ఒక్కసారిగా అదుపుతప్పింది. దీంతో రోడ్డు పక్కకు ఒరిగిపోయి బోల్తాపడింది. ఈ ఘటనలో గాయపడిన డ్రైవర్‌ను వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పోలీసులు ఘటనాస్థలి వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. బోల్తాపడిన క్రేన్‌ను, బస్సును అక్కడి నుంచి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతరాత్రి కావేరి బస్సు ఒక బైక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే. ఆ ఘోర దుర్ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఇప్పుడు అదే బస్సును తొలగిస్తుండగా మరో ప్రమాదం జరగడం స్థానికంగా కలకలం రేపింది.

# పరువు పోగొట్టుకున్న ఇ.సి.ఐ




ఆ కసరత్తులో మూడు ప్రత్యేక లక్షణాలు కొట్టొచ్చినట్టు కనిపించాయి. మొదటిది ఈ ప్రక్రియలో అతను లేక ఆమె ఓటర్ల జాబితాలో తన పేరు వుంచాలంటే పౌరులు నిరూపణకు తమ ఆధారాలను తామే సమకూర్చుకునే బాధ్యత తీసుకోవాలి. గతంలోనైతే ఓటర్ల జాబితాల పున:పరిశీలన బాధ్యత ఇ.సి.ఐ నియమించిన ఎన్యూమరేటర్లు నిర్వహించేవారు. కానీ ప్రస్తుత సందర్భంలోనైతే ఇప్పుడున్న లేక కాబోతున్న ఓటర్లు ఒక ఫారం సమర్పించడమే గాక ఇ.సి.ఐ నిర్దేశించిన 11 పత్రాలలో ఏదో ఒకటి చూపించాల్సి వుంటుంది. అధికార పత్రాల అందుబాటు స్థాయి చాలా తక్కువలోనే వుండే నేపథ్యంలో ఈ ప్రక్రియ పున:పరిశీలనకు గాక తొలగింపునకూ, తీసివేతకూ ఉద్దేశించబడిందని తేలిపోయింది. రాజ్యాంగం, తర్వాత వరుసగా అనేక సుప్రీంకోర్టు తీర్పులు గుర్తించిన సార్వత్రిక ఓటు హక్కు అనే సూత్రానికి తిలోదకాలు ఇస్తున్నట్టు అర్థమైంది. రెండవ ప్రశ్న ఇ.సి.ఐ ఓటరు పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు బలవంతాన లాక్కుంటున్నదా? రాజ్యాంగం 326వ అధికరణం ప్రకారం ఓటరు హక్కుకు సంబంధించి పౌరసత్వంపై యథాలాపంగా చేసిన ప్రస్తావన ఆధారంగా ఈ వాదన తీసుకురాబడింది. పౌరసత్వం వుండాలనే ముందస్తు షరతుకు మినహాయింపు లేదు గానీ దాన్ని నిర్ధారించే బాధ్యత మాత్రం ఇ.సి.ఐ ది కాదు. ఈ విషయంలో హోంమంత్రిత్వ శాఖకు బాధ్యత అప్పగించబడింది. ఏమైనా 'సర్' తతంగం ఈ అవసరాన్ని తేలిగ్గా ఏకపక్షంగా తోసిపారేసింది. ఇక చివరగా కాలవ్యవధి. పెద్ద సంఖ్యలో వలస కార్మికులు జీవనోపాధి కోసం రాష్ట్రం వదలివెళ్లే బీహార్ వంటి రాష్ట్రంలో ఇచ్చిన ఈ కాలవ్యవధి చాలా స్వల్పం. అనేక ప్రాంతాల్లో వరద పరిస్థితుల వంటివి వుండగా వర్షాకాలంలో ఈ కసరత్తుకు అతి స్వల్ప వ్యవధి మాత్రమే లభించింది. బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ)లకు శిక్షణ లేని పరిస్థితులలో ఇంత నిశితమైన ప్రక్రియ పూర్తి కావడం నిజంగానే అసంభవం. కనుకనే ఈ విషయంలో వచ్చిన తుది ఫలితం ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించేదిగా లేదు. 81 లక్షల మందికి పైగా ఓటర్లు తుది జాబితాలో పేరు పొందలేకపోయారు. 1.38 కోట్ల మంది ఓటర్ల చిరునామాలు అనుమానాస్పదంగా వున్నాయన్నారు. తొమ్మిది లక్షల మందికి పైగా మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోయారు. 14 లక్షల మందికి పైగా ఓటర్లకు ఒకటికి మించిన ఎపిక్ కార్డులున్నట్టు తేలింది. 100 మందికి పైగా ఓటర్లు వున్న ఆవాసాలు 2258 వున్నాయి. కనుక ఇది పారదర్శకంగా జరిగిందనడానికి ఎలాంటి ఆధారం లేదు. ఫిర్యాదులు లేని స్వచ్ఛమైన జాబితా ఎంతమాత్రం కాదు ఇది, తుది ఓటర్ల జాబితాలు తీవ్ర సందేహాలకు నిలయంగా మారాయి. బీహార్ శాసనసభ ఎన్నికల్లో బిజెపి కి మేలు చేసేందుకే ఈ తతంగం ఉద్దేశించబడిందని మొదటి నుంచి స్పష్టమవుతూనే వుంది. ఎందుకంటే గతంలో ఈ ఎన్నికలు హోరాహోరీగా, పోటాపోటీగా జరిగాయి. ఇసిఐ తలపెట్టిన 'సర్'ను బలపర్చేందుకు రంగంలోకి దిగింది బిజెపి మాత్రమే.

సహజంగానే ప్రతిపక్షాలు, ఆందోళన చెందిన పౌరులు గట్టిగా ఎదిరించేందుకు ముందుకొచ్చారు. దీన్ని చక్కదిద్దేందుకు రాజ్యాంగం ఇచ్చిన ప్రతి వేదికనూ వాడుకోవడానికి ప్రయత్నించారు. రాజకీయ పార్టీలూ పౌరసంఘాలు దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్లు ఇప్పటికీ సుప్రీం కోర్టు విచారణలోనే వున్నాయి. అత్యున్నత న్యాయస్థానం ఇ.సి.ఐ ఆధార్ కార్డు అనే 12వ పత్రాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పరిమిత మధ్యంతర ఉత్తర్వు ఇచ్చినప్పటికీ విస్తారమైన సమస్యలు మిగిలే వున్నాయి. ఓటర్ల సంఖ్య భారీ ఎత్తున తగ్గిపోయింది. ఇ.సి.ఐ ప్రయత్నమంతా మోసపూరితంగా వుందనేది ఇప్పుడు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. 2025 బీహార్ ఎన్నికలలో 'సర్' ప్రక్రియ చేపట్టడం అంటే%ా%2003లో జరిగిందే మరోసారి జరుగుతున్నది తప్ప ఎంతమాత్రం అసాధారణం కాదని, ఇ.సి.ఐ ముందు నుంచీ వాదిస్తూ వచ్చింది. అయితే అప్పటి మార్గదర్శకాలను వెల్లడించాలని కోరగా ఎన్నికల సంఘం అందించలేదు. ఇందుకు సంబంధించి నాటి అధికార పత్రాలు అందుబాటులో లేవన్నది అపరిపక్వతను బయట పెట్టుకోవడమే గాక వ్యవస్థాగతమైన అసమర్థతను కూడా వెల్లడించుకుంది. అయితే వారు పచ్చి అబద్ధాలకు పాల్పడ్డారనేది ఇప్పుడు తేటతెల్లమైపోయింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎ.డి.ఆర్) సుప్రీం కోర్టుకు నాటి ఈ పత్రాలను సమర్పించడాన్ని బట్టి ఇది అబద్ధమని తేలింది. 2003 ఆదేశాలు వేల పేజీలున్నాయి. ఈ కసరత్తు చేపట్టే తరుణంలో మూడు కోణాలలోనూ ఇ.సి.ఐ ఎలాంటి మోసానికి పాల్పడిందో ఇప్పుడు సంపూర్ణంగా తెలిసిపోయింది. బీహార్‌లో భారత ఎన్నికల సంఘం (ఇ.సి.ఐ) ప్రారంభించిన ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్)ను సందర్భాన్నిబట్టి చూస్తే విపత్కర ప్రభావాలు చూపబోతుందని చెప్పడం దిగ్భ్రాంతి కలిగించవచ్చు. అయితే ఇప్పుడు ఆ ప్రభావాలేమిటో బహిర్గతమవుతున్న పరిస్థితి. జూన్ 25న ఈ ప్రక్రియను ప్రారంభించన కొద్ది రోజుల్లోనే దాని అసలు లక్ష్యం ఓటర్ల జాబితాల ప్రక్షాళనను మించి ఇంకా చాలా వుండబోతోందని స్పష్టమైంది. ఇంకా ఏమైనా గజిబిజి అంటూ వుండి వుంటే నరేంద్ర మోడీ దళపతి అయిన హోంమంత్రి అమిత్ షా దాన్నీ లేకుండా చేశారు. పౌరులు కాని వారిని గుర్తించి తొలగించి పంపించేయడానికే 'సర్' ద్వారా ప్రయత్నం జరిగిందని ఆయన చెప్పేశారు. ఈ వాదనను సమర్థించుకోవడం కోసం ఆయన దేశ ముస్లిం జనాభాలో సాపేక్షంగా వచ్చిన స్వల్ప పెరుగుదలను నొక్కి చెప్పారు. ఈ పెరుగుదలకు కారణం సంతానోత్పత్తి రేటు పెరగడం గాక పెద్ద ఎత్తున జరిగిన చొరబాట్లేనని ఆయన మరీమరీ చెప్పారు. దేశంలో ముస్లిం జనాభా 24.6 శాతం చొప్పున పెరిగితే హిందూ జనాభా 4.5 శాతం చొప్పున తగ్గిపోతూ వస్తోందని ఆయన లెక్కలు చెప్పారు. ఈ వాదన ఆధారంగానే ఆయన పార్టీ, ప్రభుత్వం చొరబాటుదార్లను గుర్తిస్తానంటున్నది. ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడానికి చేయవలసింది మొత్తం చేస్తుంది. ఉత్తరోత్తరా వారిని స్వదేశాలకు పంపించేస్తుంది అన్నారు. సర్' నేపథ్యమేమిటో ఆయన స్పష్టంగానే ఏకరువు పెట్టారు. అయితే పహల్గాంలో ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైనట్టే ఆయన మంత్రివర్గం చొరబాటుదారులను స్పష్టంగా ఎత్తిచూపడంలోనూ ఘోరంగా విఫలమైంది. ఆ విధంగా విఫలం అయిన కారణంగా ఆయన ఇప్పుడు ఇసిఐ భుజాల మీద తుపాకి పెట్టి కాల్చాలని ప్రయత్నిస్తున్నారు. భారీ సంఖ్యలో న్యాయమైన భారతీయ ఓటర్ల పేర్లు తొలగించబడినా సరే 'సర్'ను ఎవరూ ఏ మాత్రం వ్యతిరేకించరాదని ఆయన చాలా మొండిగా కరుగ్గా చెబుతున్నారు. భారత దేశంలో జనాభా తీరుతెన్నుల గురించి 'ప్యూ' అధ్యయన కేంద్రం వెలువరించిన నివేదిక మతాల వారీ జనాభా వివరాలను పొందుపర్చింది. భారత దేశంలో మొత్తంగా జననాల రేటు తగ్గడమే కాదు. 2015లో ఈ తగ్గుదల దాదాపు అభివృద్ధి చెందిన సంపన్న దేశాలతో సమానంగా వుంది. ఇక భారతీయ ముస్లింలలోనూ జననాల రేటు ఒక మహిళకు 4.4 వుంటే ఇప్పుడు 2.6కు తగ్గిపోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ఆధారంగా చెబుతున్న లెక్కలివి.

# గాజాలో మారణాయుధాలుగా మారిన బిగ్ టెక్ కంపెనీలు




నిప్పుకు గాలి తోడైనట్టుగా, గాజాలో ఇజ్రాయిల్ జరిపిన నరమేధానికి, విధ్వంసానికి అమెరికా బడా టెక్ కంపెనీలు తోడయ్యాయి. ఇజ్రాయిల్ యుద్ధ యంత్రాంగంతో ఈ టెక్ కంపెనీల బంధం ఎంత లోతుగా, దృఢంగా పెనవేసుకుని ఉన్నదో ఇటీవల బయటికొచ్చిన పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ప్రపంచం ముందు నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి అంటూ ప్రగతికాముక సంస్థలుగా నటించే ఈ కంపెనీల 'అసలు రంగు' ది గార్డియన్, ం972 పత్రిక, లోకల్ కాల్ సంయుక్తంగా నిర్వహించిన పరిశోధనలో వెల్లడైంది. ఇజ్రాయిల్ మిలటరీ గూఢచారి విభాగం పేరు 8200. అది పాలస్తీనాలోని ప్రతి ఒక్క పౌరుడి ఫోను సంభాషణను, రికార్డు చేసి, భద్రపరిచి, విశ్లేషించడానికి మైక్రోసాఫ్ట్‌కి చెందిన క్లౌడ్ ప్లాట్‌ఫారం అజూర్‌ను వాడుకున్నది. 8200, మైక్రోసాఫ్ట్‌తో చేసుకున్న భాగస్వామ్య ఒప్పందం వల్ల ఇజ్రాయిల్‌కు అపరిమితమైన నిఘా సామర్థ్యం లభించింది. పాలస్తీనా ఆక్రమణలో అజుర్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడింది. అది అందించిన లక్షలాదిమంది పాలస్తీనియన్ల వ్యక్తిగత ఫోను సంభాషణలు ఇజ్రాయిల్‌కు ముడి సరుకుగా ఉపయోగపడ్డాయి. నిజానికి, మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యమే లేనట్టయితే ఇజ్రాయిల్ కంప్యూటర్ సర్వర్లకు భారీ డేటాను భద్రపరిచి విశ్లేషించే శక్తి సామర్థ్యాలు లేవు. ఈ విషయం ఇజ్రాయిల్‌కు తెలుసు. అందువలనే ఇజ్రాయిల్ మైక్రోసాఫ్ట్‌ను ఆశ్రయించింది. క్లౌడ్ ప్లాట్‌ఫామ్ వలన డేటా నిల్వ సామర్థ్యం "అనంతం"గా పెరిగింది. 1921లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లను, ఇజ్రాయిల్ గూఢచారి విభాగం 8200 కామాండర్ యెస్సి సరీల్ కలవటంతో ఈ ప్రాజెక్టు మొదలైంది. అయితే, ఇజ్రాయిల్ సైన్యంతో మైక్రోసాఫ్ట్ కుమ్మక్కవడం ఇది మొదటిసారి కాదు. 2025 జనవరిలో ం972 మ్యాగజైన్ చేసిన పరిశోధనలో మైక్రోసాఫ్ట్ ఇజ్రాయిల్ సైన్యం మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయని తెలిసింది. ఇజ్రాయిల్ సైనిక కార్యకలాపాలకు నేరుగా మద్దతు ఇచ్చే ప్రాజెక్టులలో అజుర్, ఓపెన్ ఏఐ (కృత్రిమ మేధ)ల సహకారం ఉంది. ఇతర బిగ్ టెక్ మాదిరిగానే మైక్రోసాఫ్ట్ కూడా ఇజ్రాయిల్ ఆక్రమణ, అణచివేత సామూహిక హత్యలకు సాధనంగా మారింది. అజుర్‌పై ఇజ్రాయిల్ సైనిక గూఢచారి విభాగమే కాక, మిగతా అన్ని ఆర్మీ యూనిట్లు కూడా ఆధారపడ్డాయి. ఇలా ఇజ్రాయిల్ గాజా మారణహోమంలో తోడైంది మైక్రోసాఫ్ట్ ఒక్కటి మాత్రమే కాదు. గూగుల్, అమెజాన్, పలాంటిర్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ మారణహోమంలో భాగస్వాములై డబ్బులు పోగేసుకున్నాయి. ప్రపంచం ముందు నూతన ఆవిష్కరణలు చేసి అభివృద్ధికి బాటలు వేసే కంపెనీలుగా గొప్పలు పోయే ఈ టెక్ కంపెనీలు వాస్తవంలో ఇజ్రాయిల్ యుద్ధ యంత్రాంగంలో అంతర్భాగం అయ్యాయి. ఈ టెక్ కంపెనీలు అమెరికా సైనిక–పారిశ్రామిక కూటమికి బయటకు ఆగుపడని వెన్నెముకలాగా పనిచేస్తున్నాయి. దీనికి తక్షణ ఉదాహరణగా, ప్రపంచం నడిబొడ్డున గాజాలో జరిపిన సామూహిక హత్యాకాండ మన కళ్ల ముందున్నది. ఇజ్రాయిల్‌తో అజుర్ కలవటంతో, మైక్రోసాఫ్ట్ వ్యాపారం వరకే పరిమితమైన తటస్థ సంస్థగా లేదు. అంతకు మించి ఇజ్రాయిల్ సంస్థలతో కలిసి టెక్నాలజీని అభివృద్ధి చేసి, స్థానిక నిఘా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి ఆ దేశంలో పరిశోధనా ప్రయోగ శాలలు నడుపుతున్నది. చివరికి పాలస్తీనాపై నియంత్రణలో ఇజ్రాయిల్ మైక్రోసాఫ్ట్ కంపెనీని వదులుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యవహారంలో మరో రెండు కంపెనీలు గూగుల్, అమెజాన్‌లు మైక్రోసాఫ్ట్ కంటే ఏ మాత్రం వెనకబడి లేవు. ఈ కంపెనీలు ఇజ్రాయిల్ ప్రభుత్వంతో 120 కోట్ల డాలర్లతో ప్రాజెక్టు నింబస్ కోసం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రాజెక్టు నింబస్ అంటే మరింత అభివృద్ధి పరిచిన క్లౌడ్ సదుపాయాలు, కృత్రిమ మేధ పరికరాలు అందుబాటులోకి తెచ్చే ప్రాజెక్టు. యంత్రాల ద్వారా ముఖాన్ని చూసి మనుషులను గుర్తించటం, భావోద్వేగాలను విశ్లేషించడం, శాంతి భద్రతల సమస్య ఎక్కడ తలెత్తుతుందో ముందుగానే గుర్తించడం ఈ ప్రాజెక్ట్ నింబస్‌లో భాగం. ఇవి పాలస్తీనా ప్రజలపై నిరంతరం నిఘా పెట్టగలిగిన సాంకేతిక సాధనాలు. 'తూర్పు జెరూసలెంలో అనుమానితులు' గురించిన డేటాను తయారు చేసి, వారిలో ఎవరిని చంపాలో జాబితా తయారు చేసివ్వటం నింబస్ ప్రాజెక్టులో భాగం. గాజా మారణహోమంలో పాల్గొన్న మరో అమెరికా సంస్థ పలంటీర్. అమెరికా ప్రభుత్వపు అధికార గూఢచారి సంస్థ సిఐఏ పెట్టుబడితో, సహకారంతో ప్రారంభించబడిన పలంటీర్, ప్రస్తుతం అతి పెద్ద నిఘా సంస్థగా, మిలిటరీ గూఢచారి సంస్థగా పేరు తెచ్చుకున్నది. మైక్రో సాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు మౌలిక సదుపాయాలు అందిస్తే, పలంటీర్ విశ్లేషణాత్మక సాధనంగా పనిచేస్తున్నది. పాశ్చాత్య దేశాల గెలుపుకు తానే కారణమని గొప్పగా చెప్పుకుంటుంది పలంటీర్. ఇది ఇజ్రాయిల్ సైన్యానికి అందించే సేవలను విస్తృతంగా పెంచింది. ఇటువంటి వ్యవస్థలే పాలస్తీనా పౌరుల చావులను వేగవంతం చేశాయి.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం,అక్టోబర్26,2025



## నటి దివ్య సురేశ్‌పై హిట్ అండ్ రన్ కేసు

కన్నడ నటి, బిగ్‌బాస్ ఫేమ్ దివ్య సురేశ్‌పై బెంగళూరు పోలీసులు హిట్ అండ్ రన్ కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి సమయంలో ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువతి తీవ్రంగా గాయపడగా, కారు ఆపకుండానే ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బెంగళూరులోని బ్యాటరాయనపుర ఎంఎం రోడ్డులో ఈ ఘటన జరిగింది. కిరణ్ అనే యువకుడు తన స్నేహితులైన అనుషా, అనితలతో కలిసి బైక్‌పై ఆసుపత్రికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో కుక్కలు మొరగడంతో భయపడిన కిరణ్ బైక్‌ను కొద్దిగా పక్కకు తిప్పాడు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన దివ్య సురేశ్ కారు వారి బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురూ కిందపడిపోయారు. అనిత అనే యువతి మోకాలికి ఫ్రాక్చర్ కాగా, కిరణ్, అనుషాలకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే దివ్య సురేశ్ కారు ఆపకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారని బాధితులు ఆరోపించారు. దీనిపై ఈ నెల 7న బాధితుడు కిరణ్ బ్యాటరాయనపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



## ఓటీటీలోకి వచ్చేసిన 46 అవార్డుల సినిమా

విజయ రామరాజు ప్రధాన పాత్రలో నటించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి' థియేటర్లలో విజయం సాధించిన తర్వాత ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రం నేటి నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ విషయాన్ని చిత్రబృందం ట్విట్టర్ ద్వారా ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి అధికారికంగా ప్రకటించింది.విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీని గుబ్బల నిర్మించారు. కబడ్డీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా, ఆగస్టు 29న థియేటర్లలో విడుదలై ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంది. భావోద్వేగాలు, ప్రేమకథ వంటి అంశాలను జోడించి రూపొందించడంతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా, ఈ చిత్రం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, ఏకంగా 46 ఫిలిం అవార్డులను కైవసం చేసుకోవడం విశేషం.థియేటర్లలో మంచి విజయాన్ని నమోదు చేసుకున్న ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ మాధ్యమంలోకి అడుగుపెట్టడంతో, థియేటర్లలో చూడలేకపోయిన సినీ ప్రియులు ఇంట్లోనే చూసే అవకాశం లభించింది. కుటుంబంతో కలిసి ఈ వారాంతంలో చూడటానికి 'అర్జున్ చక్రవర్తి' ఒక మంచి ఆప్షన్‌గా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## బాహుబలి' రీ రిలీజ్.. సరికొత్త ట్రైలర్ వచ్చేసింది



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి సృష్టించిన దృశ్య కావ్యం 'బాహుబలి' మరోసారి వెండితెరపై మాయ చేసేందుకు సిద్ధమైంది. సినిమా విడుదలై పదేళ్లు కావొస్తున్న సందర్భంగా రెండు భాగాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే చిత్రంగా ఈ నెల 31న రీ రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా సరికొత్త ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇది సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.ఈసారి కేవలం పాత సినిమాను మళ్లీ ప్రదర్శించడమే కాకుండా, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సాంకేతికంగా ఎన్నో మార్పులు చేశారు. అత్యాధునిక ప్రీమియం ఫార్మాట్లయిన ఐమాక్స్, 4డీఎక్స్, డాల్బీ సినిమాలలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. రీమాస్టర్ చేసిన పిక్చర్, అద్భుతమైన సౌండ్ క్వాలిటీతో 'బాహుబలి' ప్రపంచాన్ని మునుపెన్నడూ చూడని విధంగా బిగ్ స్క్రీన్‌పై ఆస్వాదించే అవకాశం కలగనుంది.రెండు భాగాలను కలిపి రూపొందించిన ఈ సింగిల్ వెర్షన్ నిడివి 3 గంటల 44 నిమిషాలుగా ఖరారు చేశారు. ఇప్పటికే ఈ వెర్షన్ సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకుంది. ఒక దశాబ్దం తర్వాత తమ అభిమాన సినిమాను ఐమాక్స్ వంటి ఆధునిక సాంకేతిక ఫార్మాట్‌లో చూసేందుకు సినీ ప్రియులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తల్లి శ్రీదేవి కోసం రాసిన కవితను చదివి వినిపించిన జాన్వీ కపూర్



దివంగత నటి, అతిలోక సుందరి శ్రీదేవిని గుర్తుచేసుకుని ఆమె కుమార్తె, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన తల్లిపై ప్రేమతో స్వయంగా రాసుకున్న ఒక కవితను ఓ టాక్ షోలో చదివి వినిపించి అందరినీ కదిలించారు. ఈ సంఘటనతో ఆమె తన తల్లిని ఎంతగా మిస్ అవుతున్నారో మరోసారి స్పష్టమైంది.నటులు ట్వింకిల్ ఖన్నా, కాజోల్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్న "టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్" అనే కార్యక్రమానికి జాన్వీ కపూర్, కరణ్ జోహార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లిని ఉద్దేశించి రాసిన కవితను ఆమె చదివారు."బచీ థీ ఫిర్ అచానక్ ఏక్ దిన్ వో హఖ్ ఖో దియా, జో లాడ్ మాంగ్తీ థీ ఉస్సే ముహ్ మోడ్ లియా, అప్నీ ఆవాజ్ ఖో కే అప్నీ మా కీ ఆవాజ్ మే బాత్ కర్తీ హూ, ఇసీ జరియే మే ఉన్కే పాస్ భీ రఖ్తీ హూ," అంటూ ఆమె కవితను వినిపించారు. (నేనొక చిన్నపిల్లని, కానీ అకస్మాత్తుగా ఆ హక్కును కోల్పోయాను



## దీపికా పదుకొణె ట్వీట్ వెనుక అసలు వాస్తవం ఇదే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమా నుంచి వచ్చిన ఆడియో టీజర్ సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే, ఈ హడావుడి మధ్యలో బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పేరుతో వచ్చిన ఒక ఫేక్ ట్వీట్ తీవ్ర గందరగోళానికి దారితీసింది. ప్రభాస్ పుట్టినరోజు కానుకగా మేకర్స్ టీజర్ విడుదల చేయగా, కొందరు ఆకతాయిలు ఈ ఫేక్ పోస్ట్‌తో తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు.వివరాల్లోకి వెళితే, దీపికా పదుకొణె పేరుతో ఉన్న ఒక నకిలీ ఎక్స్ ఖాతా నుంచి, ""స్పిరిట్' వీడియో అద్భుతంగా ఉంది... కానీ నేను బాధగా ఉన్నాను సందీప్ రెడ్డి. ప్రభాస్ సర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. ఈ ట్వీట్ క్షణాల్లో వైరల్ కావడంతో, చాలామంది నిజంగా దీపికే పోస్ట్ చేశారని భావించారు.వాస్తవానికి ఈ సినిమాలో హీరోయిన్‌గా మొదట దీపికా పదుకొణెను సంప్రదించారు. అయితే, ఆమె అధిక పారితోషికం, లాభాల్లో వాటా, పరిమిత పని గంటలు వంటి డిమాండ్లు పెట్టడంతో ఆమెను ప్రాజెక్ట్ నుంచి తప్పించి'యానిమల్' ఫేమ్ తృప్తి డిమ్రిని హీరోయిన్‌గా తీసుకున్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే, ఆమెను సినిమా నుంచి తొలగించినందుకు బాధపడుతున్నట్లు ఉన్న ఈ ఫేక్ ట్వీట్‌ను చాలామంది నమ్మేశారు. ఇక ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' నుంచి 'సౌండ్-స్టోరీ'

Owner, Editor & Published by: Mahammed khaja fasihuddin published at h no Amjad doula bagh Kala pathar Hyderabad and printed at daira eletric press Raheem complex c hazar hyderabad, Telangana, Rni no aptel/2011/40249, editor Mohammed Khaja fasuddin, email:royalpost @gmail.com, Mobile no: 9014568060